www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఖిలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక - 84 గురువారం 30 మే 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# లెక్క తేలింది!

- పాఠశాలలు లేని గ్రామాలు 265
- పిల్లలు లేరనే కారణంతో గత ప్రభుత్వ హయాంలో మూతపడ్డ పాఠశాలలే ఎక్కువ
- మెజార్టీ స్కూళ్లను తిరిగి ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు
- ప్రతీ గ్రామ పంచాయతీలో తప్పకుండా ప్రభుత్వ పాఠశాల ఉండాలన్న సీఎం నిర్ణయం మేరకు ఆ దిశగా ప్రభుత్వం అడుగులు
- నూతన పాఠశాలల ఏర్పాటుపై వివరాలు సేకరించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం విధితమే
- 206 గ్రామ పంచాయతీల్లో స్కూళ్లు అవసరమని అధికారుల గుర్తింపు
- మరో 62 గ్రామాల్లో పిల్లలు లేకపోవడంతో స్కూళ్ల ఏర్పాటు అవసరం లేదని సర్కారుకు నివేదిక




ప్రజావినికిడి,(హైదరాబాద్):

రాష్ట్రంలో 265 గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు లేవని విద్యాశాఖ అధికారులు లెక్కల ద్వారా తేలింది. పిల్లలు లేరనే కారణంతో గత ప్రభుత్వ హయాంలో మూతపడ్డ పాఠశాలలే ఇందులో ఎక్కువగా ఉన్నాయి. వీటిలో మెజార్టీ స్కూళ్లను తిరిగి ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రంలో నూతన పాఠశాలలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. ప్రతీ గ్రామ పంచాయతీలో తప్పకుండా ప్రభుత్వ పాఠశాల ఉండాలన్న సీఎం నిర్ణయం మేరకు ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.మేరకు అధికారులు రాష్ట్రంలో మిగతాది 2లో...



## ఆధారాలన్నీ ధ్వంసం చేశాం

- ఫోన్ ట్యాపింగ్ కోసం 17 కంప్యూటర్లు...
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అన్నీ ధ్వంసం చేశాం
- ధ్వంసం చేసిన ఆధారాలను నాగోల్, మూసారాంబాగ్ మూసీలో పడేసినట్లు వెల్లడి
- సీడీఆర్, ఐడీపీఆర్ డేటా మొత్తాన్ని కాల్చేశామన్న ప్రణీత్ రావు
- ప్రభాకర్ రావు రాజీనామా చేసే ముందు రికార్డులను ధ్వంసం చేయాలని ఆదేశించారని వెల్లడి

ప్రజావినికిడి,(హైదరాబాద్):

ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎప్పటికప్పుడు కిలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితులు తమ వాంగ్మూలంలో సంచలన విషయాలు వెల్లడిస్తున్నారు. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు కూడా ఈ కేసులో ఎన్నో అంశాలను తన మిగతాది 2లో...



## నిప్పుల కుంపటి

- 50 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు..
- భారీ ఉష్ణోగ్రతలతో అల్లాడిపోతున్న ఉత్తరాది ప్రజలు
- ఢిల్లీ చరిత్రలోనే అత్యధిక ఉష్ణోగ్రత రికార్డ్
- రాత్రి సమయంలోనూ 30 డిగ్రీల కంటే ఎక్కువగానే ఉష్ణోగ్రతలు
- ఎండలు తట్టుకోలేక సొమ్మసిల్లిన విద్యార్థులు

# ధాన్యం అమ్ముకుందామంటే కొనేటోడు లేడు..!
# విత్తనాలు కొందామంటే అమ్మేటోడు లేడు!

- గత ఐదారు నెలల నుంచి రైతుల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు
- సాగునీరు లేక పంటలు ఎండిపోయాయి
- పోని పండిన పంటలను కూడా కొనేందుకు ప్రభుత్వం ముందుకురాలేదు.
- చివరకు మిగిలిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనే దిక్కు లేదు
- ఇక ఖరీఫ్ సీజన్‌లో వేసే పంటలకు సంబంధించిన విత్తనాల కోసం రైతులు సీడ్ షాప్పు ముందు బారులు తీరుతున్నారు.

ప్రజావినికిడి,(హైదరాబాద్):

కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీటి కష్టాలు మొదలయ్యాయి. గత ఐదారు నెలల నుంచి రైతుల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. సాగునీరు లేక పంటలు ఎండిపోయాయి. పోని పండిన పంటలను కూడా కొనేందుకు ప్రభుత్వం ముందుకురాలేదు. దాంతో అకాల వర్షాలకు పంట తడిసిపోయింది. చివరకు మిగిలిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకు కొనే దిక్కు లేదు. ఇక ఖరీఫ్ సీజన్‌లో వేసే పంటలకు సంబంధించిన విత్తనాల కోసం రైతులు సీడ్ షాప్పు ముందు బారులు తీరుతున్నారు. విత్తనాల కోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రైతుల బాధలపై ట్వీట్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్టా..? లేనట్టా..? అని ప్రశ్నించారు. విత్తనాల కోసం రైతులకు ఏమిటీ మిగతాది 2లో...





## కాంగ్రెస్‌తో పర్మినెంట్ పెళ్లేమీ కాలేదు!

- పొత్తుపై అరవింద్ కేజ్రీవాల్ ఆసక్తికర వ్యాఖ్య
- ప్రస్తుతానికి బీజేపీని ఓడించడమే తమ ప్రధాన లక్ష్యమన్న కేజ్రీవాల్
- ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తే లేదని పునరుద్ఘాటన
- బీజేపీ గెలిస్తే యోగి ఆదిత్యనాథ్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని వ్యాఖ్య

# కవిత కు మరో షాక్

మద్యం కేసులో కవిత పాత్రపై ఈడీ ఛార్జిషీట్...

పరిగణనలోకి తీసుకున్న కోర్టు

జూన్ 3న విచారణకు హాజరు కావాలని కవిత, మరో నలుగురికి సమన్లు

మద్యం పాలసీ కేసులో గోవాకు డబ్బు ఎలా చేరిందో ఛార్జిషీట్‌లో పేర్కొన్న ఈడీ



ప్రజావినికిడి,(హైదరాబాద్):

ఢిల్లీ మద్యం కేసులో కవితతో పాటు మరో నలుగురిపై ఈడీ మే 10న దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకుంది. మద్యం కేసులో కవితతో పాటు నలుగురి పాత్రపై ఈ ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. జూన్ 3న ఈ ఛార్జిషీట్‌పై కోర్టు విచారణ జరపనుంది. ఆ రోజున ఈ ఛార్జిషీట్ నిందితులు అందరూ కోర్టుకు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. దీంతో కవితను జూన్ 3న ఈడీ అధికారులు కోర్టు ఎదుట హాజరుపరచనున్నారు. మిగతాది 2లో...

# ధూంధాంగా దశాబ్ది వేడుకలు



ప్రజావినికిడి,(హైదరాబాద్):

తెలంగాణ అవతరణ వేడుకలకు ట్యాంక్ బం డ్ ప్రత్యేక ఆకర్షణగా నిలువనుంది. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలతో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. జూన్ 2వ తేదీన సాయంత్రం ట్యాంక్ బండ్‌పై పండుగ వాతవరణాన్ని తలపించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ట్యాంక్ బండ్ పరిసరాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, ప్రజా ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్న నేపథ్యంలో ప్ర త్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మిగతాది 2లో...



# రేవంత్ మౌనానికి కారణమదేనా?

## లక్ష్మణ సంచలన కామెంట్స్..

సీఎం రేవంత్ రెడ్డి తమ పార్టీ హై కమాండ్ ఒత్తిడికి లొంగారా?

అందుకే ఫోన్ ట్యాపింగ్‌పై చర్యలు తీసుకోవడం లేదా?

పబ్లిక్ సర్వీస్ కమిషన్ పత్రాల లీక్‌పై చర్యలు ఏవి?

కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్‌పై దర్యాప్తు అంతేనా..?

# ధూంధాంగా దశాబ్ది వేడుకలు

**ప్రజావినికిడి,(హైదరాబాద్):** అవతరణ వేడుకలలో సామాన్య ప్రజలు కూడా ఉ త్సాహంగా తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ఆనందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. సందర్శకులను ఆకట్టుకునే ప్రదర్శనలు, ఆట వస్తువులు, ఫుడ్ స్టాల్స్ ఏర్పాటుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పలు సాంస్కృతిక కళా బృందాలచే కార్నివాల్ ప్రదర్శనలు జరిపేందుకు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాన వేదికపై పలు శాస్త్రీయ, జానపద, దక్కనీ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతం 'జయ జయహే తెలంగాణ'పై పోలీసు సిబ్బందితో ప్రదర్శన నిర్వహించనున్నారు. బాణాసంచాలు పేలుస్తూ ఉత్సవ వాతవరణాన్ని అణుభూతి పొందేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ట్యాంక్



బండ్‌పై దాదాపు 80 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో రాష్ట్రంలోని హస్త కళలలు, స్వయం సహాయక బృందాలు తయారు చేసే వస్తువులు, చేనేత ఉత్పత్తులు, నగరం లోని పలు ప్రముఖ హొటళ్ళచే ఫుడ్ కోర్టులు ఉండనున్నాయి.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లను బుధవారం సాయంత్రం పలు విభాగాల ఉన్నతాధికారులు ట్యాంక్ బండ్ వేదిక వద్ద పరిశీలించారు. వేదిక అలంకరణ, వేడుకలకు హాజరయ్యే అతిధులకు, పాల్గొనే ప్రజలకు సీటింగ్, బ్యారికేడింగ్, పార్కింగ్, త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, పోలీస్ బందోబస్తూ తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని క్షేత్ర స్థాయి అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణంలో ప్రత్యేక మెడికల్ క్యాంపులు,మొబైల్ టాయిలెట్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఎల్ఇడి స్క్రీన్‌లతో, కార్యక్రమ లైవ్ ప్రసారానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హైదరాబాద్ వాటర్ వర్క్ ఎండి సుదర్శన్ రెడ్డి, జి. హెచ్.యం.సి కమిషనర్ రోనాల్డ్ రాస్, పంచాయత్ రాజ్ శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, హెచ్ఎండిఎ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ డి.జి శివధర్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, వివిధ శాఖల అధికారులు ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాట్లను సమీక్షించారు.

# లెక్క తేలింది!

-మొదటి పేజి తరువాయి

మూతపడ్డ పాఠశాలల వివరాలు సేకరించడంతో నిమగ్నమయ్యారు. దీనిలో భాగంగానే డిసెంబరులో విద్యాశాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశం సందర్భంగా నూతన పాఠశాలల ఏర్పాటుపై వివరాలు సేకరించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం విధితమే. ఏ ఒక్క బాలుడు గానీ, బాలిక గానీ చదువు కోసం ఇతర గ్రామాలకు వెళ్లే పరిస్థితి ఉండకూడదని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దీంతో గత నాలుగు నెలలుగా విద్యాశాఖ అధికారులు మూసివేసిన పాఠశాలల పునరుద్ధరణకు కసరత్తులు చేస్తున్నారు. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలు ఉండగా, 265 గ్రామపంచాయతీల్లో పాఠశాలలు లేవని తేలింది. వీటిలో 206 గ్రామ పంచాయతీల్లో స్కూళ్లు అవసరమని అధికారులు గుర్తించారు. మరో 62 గ్రామాల్లో పిల్లలు లేకపోవడంతో స్కూళ్ల ఏర్పాటు అవసరం లేదని సర్కారుకు నివేదిక అందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పిల్లలు లేరనే కారణంతో పాఠశాలలను మూసివేస్తే.. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభించేందుకు మొగ్గుచూపడంపై పలు ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అలాగే, మూతపడ్డ స్కూళ్లనూ రీఓపెన్ చేయించేందుకు సర్కారు ప్రణాళికలు రూపొందిస్తోంది.రాష్టంలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 24 కొత్త స్కూళ్లను ప్రారంభించనున్నారు. కరీంనగర్, యాదాద్రి భువనగిరి జిల్లాలో 21 చొప్పున, వరంగల్‌లో 16 కొత్త స్కూళ్లను ప్రారంభించనున్నారు. నిజామాబాద్ జిల్లాలో మొత్తం 14 పంచాయతీల్లో స్కూళ్లు లేవని, ఇందులో 11 గ్రామపంచాయతీల్లో కొత్త స్కూళ్లు




అవసరం లేదని అధికారులు గుర్తించారు. వరంగల్ జిల్లాలో 24 జీపీల్లో స్కూళ్లు అందుబాటులో లేకపోగా, ఇందులో 12 గ్రామపంచాయతీల్లో అసలు కొత్త స్కూళ్లే అవసరం లేదని వెల్లడించారు.హైదరాబాద్, గద్వాల, మేడ్చల్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలు మినహా ప్రతి జిల్లాలోనూ ఒకటి ఆపై స్కూళ్లు మూతపడ్డాయి. గ్రామాల్లో కొత్త స్కూళ్లను ఎక్కడ ఏర్పాటు చేయాలనే దానిపై కూడా అధికారులు కసరత్తు చేస్తున్నారు. జూన్‌లో జరిగే బడిబాటలో భాగంగా ఆయా గ్రామ పంచాయతీల్లో పిల్లలను గుర్తించి, వారికి స్కూళ్లలో అడ్మిషన్లు ఇప్పించాలని భావిస్తున్నారు. అందుబాటులో ఉన్న టీచర్లనే కొత్త స్కూళ్లలో సర్దుబాటు చేయాలని యోచిస్తున్నారు.విద్యా శాఖపై సీఎం నిర్వహించిన సమీక్షలో భాగంగా గ్రామంలో పాఠశాల ఉండాలనే నిర్ణయంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పుడు వివరాలు సేకరిస్తున్నాం. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఎక్కడ పాఠశాల అవసరం? పిల్లల ఎన్ రోల్ తక్కువగా ఉండి.. ఉపాధ్యాయులు ఎక్కువగా ఉండి ఆ గ్రామానికి దగ్గరగా ఉంటే సదరు పాఠశాలలో ఆ ఉపాధ్యాయుడిని సర్దుబాటు చేసేలాగా కసరత్తు చేస్తున్నాం. ప్రస్తుతం 1748 పాఠశాలల్లో జీరో ఎన్ రోల్ వుంది.

## ప్రజల పోరాటం, త్యాగాలు ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నం

-మొదటి పేజి తరువాయి

తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన ప్రక్రియ తుది దశకు చేరుకుంది. తెలంగాణ రాష్ట్రం అవిర్భవించి దశాబ్దం పూర్తైన నేపథ్యంలో కొత్తగా ఒక గీతాన్ని రూపొందించాలని సంకల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వం.ఈ గీతం రూపకల్పనపై కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణితో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష నిర్వహించారు. వీరితో పాటు ఈ సమావేశానికి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, రఘు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాంచంద్రు నాయక్, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే సంపత్, ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్, తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో జరిగింది. అయితే దీనిపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ విమర్శిస్తోంది. ఇప్పటికే తెలంగాణ వాహన రిజిస్ట్రేషన్ లో టీఎస్ గా ఉండే అక్షరాలను టీజీగా మార్పులు చేసింది. మరోవైపు ఆర్టీసీ లోగో, పేరును కూడా మరుస్తూ సంచలన నిర్ణయాలు తీసుకున్నారు సీఎం రేవంత్. ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది దినోత్సవం సందర్భంగా ఈ రాష్ట్ర గీతాన్ని ఆవిష్కరించనుంది.

# రేవంత్ మౌనానికి కారణమదేనా?

**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ సంచలన కామెంట్స్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తులో అనేక సంచలనాత్మక విషయాలు బయట పడుతున్నాయని.. ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. తప్పు చేస్తే జైలుకు పంపిస్తామని రేవంత్ చెప్పారని.. ఇన్ని సంచలన విషయాలు బయటకు వస్తుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు స్కామ్‌పై దర్యాప్తు, విచారణ అన్నారు.. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పత్రాల లీక్‌పై చర్యలు అన్నారు.. డ్రగ్స్‌పై చర్యలన్నారు.. ఏవీ పట్టించుకోవడం లేదని రేవంత్ సర్కార్ తీరును లక్ష్మణ్ తూర్పారబట్టారు. పోలీసు అదికారులు కేసీఆర్ ప్రమేయంతోనే జరిగిందని చెప్పారని.. వాంగ్మూలంలో స్పష్టంగా పేర్కొన్నారని లక్ష్మణ్ గుర్తు చేశారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఒక మాఫియాను నడిపించారని వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రయోజనాల కోసం నాయకులు, ఇతర వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేశారని లక్ష్మణ్ విమర్శించారు. చివరికి జడ్జిల ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు అరెస్ట్ అయిన అధికారులు చెబుతున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితుడిగా ఉన్న సీఎం రేవంత్.. ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని లక్ష్మణ్ ప్రశ్నించారు. ఢిల్లీ ఒత్తిళ్లకు లొంగిపోయారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అక్రమ సంపాదన డబ్బులను తరలించేందుకు పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేశారంటూ లక్ష్మణ్ విమర్శించారు. కేసీఆర్, ఆయన అల్లుడు హరీష్ రావుల పేర్లను పోలీసు అధికారులు తమ వాంగ్మూలంలో చెప్పారని లక్ష్మణ్ ఉటంకించారు. వామపక్ష తీవ్రవాదానికి సంబంధించిన డేటాను కూడా ధ్వంసం చేశారన్నారు. దేశ భద్రతకు విఘాతం కలిగించేలా చేశారని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి తమ పార్టీ హై కమాండ్ ఒత్తిడికి లొంగారా? అందుకే ఫోన్ ట్యాపింగ్‌పై చర్యలు తీసుకోవడం లేదా? అని ఎంపీ లక్ష్మణ్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడేనని.. ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం అవుతుందన్నారు బీజేపీ ఎంపీ. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం ఫేక్ సినిమా డ్రామా అని తాను ముందే చెప్పానన్నారు. లిక్కర్ కేసులో కవితను గట్టెక్కించేందుకు ఎమ్మెల్యేల కేసు బయటకు తీసుకొచ్చారన.. దారుణమైన స్థితికి కేసీఆర్ దిగజారాడని లక్ష్మణ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ద్రోహానికి పాల్పడిందని.. నీచమైన స్థాయికి దిగజారిందంటూ మండిపడ్డారు లక్ష్మణ్. రేవంత్‌పై ఢిల్లీ పెద్దల ఒత్తిడి లేదంటే వెంటనే ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు, పాత్రదారులపై చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. అంతేకాదు.. ఈ కేసును వెంటనే సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ జరిగితేనే న్యాయం జరుగుతుందన్నారు. కేసీఆర్.. దిగజారుడు రాజకీయాలు చేశారని.. వ్యక్తిగత స్వేచ్ఛను హరించారంటూ ఫైర్ అయ్యారు.

**అందే శ్రీ పాటను స్వాగతిస్తున్నాం..**

తెలంగాణ రాష్ట్ర పాటగా అందే శ్రీ పాటను స్వాగతిస్తున్నామని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ప్రకటించారు. అందే శ్రీ పాట విషయంలో తమకు ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు. ఒక గొప్ప పాటను అందే శ్రీ రాశారని కొనియాడారు. కేసీఆర్ అరాచకాలు ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయని.. ఎంపీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ డబుల్ డిజిట్ వస్తుందని లక్ష్మణ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాల తరువాత తెలంగాణ రాష్ట్రంలో అనేక రాజకీయ మార్పులు రాబోతున్నాయన్నారు. ఐదేళ్లు కాంగ్రెస్ కొనసాగాలని ప్రజాస్వామ్య వాదిగా కోరుకుంటున్నానని.. సీఎం రేవంత్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లక్ష్మణ్ అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ ఇరుక్కోవడం ఖాయం... ఆయన పాత్రే కీలకం

**ట్యాపింగ్‌పై కేంద్రం స్పందించి సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్**

**ఈ అంశం కేంద్రం పరిధిలోకి వస్తుందని వ్యాఖ్య**

**బీఆర్ఎస్ అని పేరు మార్చడమే కేసీఆర్ పట్ల భస్మాసుర హస్తంగా మారిందన్న జీవన్ రెడ్డి**

**కేసీఆర్ అధికారం కోల్పోవడానికి ఇది కూడా కారణమైందని వెల్లడి**

ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ జరిగితే కేసీఆర్ ఇరుక్కోవడం ఖాయమని... ఇందులో ఆయన పాత్ర కీలకమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన జగిత్యాలలో మీడియాతో మాట్లాడుతూ... ట్యాపింగ్ విషయంపై కేంద్రం స్పందించి సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ అంశం కేంద్రం పరిధిలోకి వస్తుందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి మేడిపల్లి సత్యం, జువ్వాడి నర్సింగరావు, కవ్వంపల్లి సత్యనారాయణ ఫోన్లు ట్యాప్ అయ్యాయనే అనుమానాలు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ అని పేరు మార్చడమే కేసీఆర్ పట్ల భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. కేసీఆర్ అధికారం కోల్పోవడానికి ఇది కూడా కారణమైందన్నారు. ప్రధాని మోదీ మత రాజకీయాలు చేస్తున్నారని బీజేపీపై ఆయన విమర్శలు గుప్పించారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రాగానే ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు మార్పు చేయడంతో పాటు వెనుకబడిన అన్ని వర్గాలకు... మతాలకు, అతీతంగా రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర గీతం నిర్మాణంలో మ్యూజిక్ డైరెక్టర్‌గా కీరవాణి ఉండటాన్ని బీఆర్ఎస్ తప్పుపట్టడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో ఆంధ్రా సినిమాలకు పన్ను మినహాయింపు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా? అని ప్రశ్నించారు.

## ధాన్యం అమ్ముకుందామంటే కొనేటోడు లేడు..! విత్తనాలు కొందామంటే అమ్మేటోడు లేడు..!!

-మొదటి పేజి తరువాయి

వెతలు..? అని నిలదీశారు. వ్యవసాయ పరిస్థితులను పర్యవేక్షించాలని వ్యవసాయ మంత్రి ఎక్కడ..? ముందుచూపు లేని ముఖ్యమంత్రి జాడేది..? అని నిలదీశారు కేటీఆర్. నిన్న.. ధాన్యం అమ్ముకుందామంటే కొనేటోడు లేడు..! నేడు.. విత్తనాలు కొందామంటే



అమ్మేటోడు లేడు..!! పాలన పూర్తిగా పడకేసిందని చెప్పడానికి.. ఇంతకన్నా నిదర్శనం ఇంకేం కావాలని కేటీఆర్ పేర్కొన్నారు. తెల్లవారుజామున 4 గంటలకు లైన్‌లో నిలబడితే.. సాయంత్రం 4 గంటల వరకూ విత్తనాలు ఇవ్వలేరా..? గత పదేళ్లపాటు.. 10 నిమిషాల్లో అందిన విత్తనాలు.. ఇప్పుడు 10 గంటల పాటు పడిగాపులు పడినా అందించలేరా ?? అని నిలదీశారు కేటీఆర్. దేశం కడుపునింపే స్థాయికి ఎదిగిన తెలంగాణ.. అన్నదాతకే తిండితిప్పలు లేకుండా చేస్తారా ?? కాంగ్రెస్ వచ్చింది.. కాటగలిసినం అంటున్న.. అన్నదాతలను ఇంకా అరిగోస పెట్టకండి..!! లేకపోతే.. రైతుల సంఘటిత శక్తిలో ఉన్న బలాన్ని.. కాంగ్రెస్ ప్రభుత్వం చవిచూడక తప్పదు..!! అని కేటీఆర్ హెచ్చరించారు.

## కవితకు మరో షాక్..

-మొదటి పేజి తరువాయి

అనుబంధ ఛార్జిషీట్‌పై రౌస్ అవెన్యూ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. కవితపై దాఖలైన ఛార్జిషీట్‌ను కోర్టు పరిగణలోకి తీసుకోవటమే కాకుండా.. జూన్ 3వ తేదీన ఛార్జిషీట్‌లో పేర్కొన్న నిందితులందరూ కోర్టు ఎదుట హాజరు కావాలంటూ సమన్లు జారీ చేసింది. దీంతో వచ్చే నెల 3న కవితను జైలు అధికారులు కోర్టులో ప్రవేశపెట్టున్నారు. గోవా ఎన్నికల సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున ప్రచారం చేసిన దామోదర శర్మ, ప్రిన్స్ కుమార్, చన్ ప్రీత్ సింగ్, అరవింద్ సింగ్‌లను చార్జిషీట్‌లో ప్రస్తావించారు. ఈ అనుబంధ ఛార్జిషీట్‌లో అన్ని వివరాలు వెల్లడించారు. మద్యం పాలసీ కేసులో డబ్బు గోవాకు ఎలా చేరిందో ఇందులో ఈడీ పేర్కొ

**ఈడీ వాదన ఇదే..**

విచారణకు తగిన సాక్ష్యాలు ఉన్నాయంటూ న్యాయస్థానంలో ఈడీ చేసిన వాదనలను విన్న ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా.. తీర్పును రిజర్వ్ చేశారు. ఈరోజు ఈడీ ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు. మరోవైపు కవిత బెయిల్ పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టులో మంగళవారం వాదనలు పూర్తయ్యాయి. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు జడ్జి స్వర్ణకాంత శర్మ తీర్పును రిజర్వు చేశారు.

**జూన్3న కోర్టుకు కవిత..**

రౌస్ అవెన్యూ కోర్టు ఈడీ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకుని.. నిందితులుగా ఉన్న వారందరిని విచారణకు పిలవడంతో ఈకేసు మరెన్ని మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి. కోర్టు ఆదేశాలతో కవితతో సహా నిందితులంతా కోర్టులో హాజరుకావాల్సి ఉంటుంది. మరోవైపు జూన్4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్న విషయం తెలిసిందే.


## మేడిగడ్డలో కొనసాగుతున్న మరమ్మతు పనులు

**మహదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ (లక్ష్మి) బరాజ్‌లో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను బుధవారం భారీ నీటిపారుదల శాఖ ఈఈ తిరుపతిరావు పర్యవేక్షించారు. పనుల తీరుపై అధికారులతో చర్చించారు. బరాజ్‌లోని ఏడో బ్లాక్‌లో కుంగిన పియర్ ఖాళీ ప్రదేశాలతో గ్రౌటింగ్ చేసేందుకు ప్రారంభించిన బోర్ హోల్ పనులు, 20, 21 గేట్ కట్టింగ్, బరాజ్ దిగువన వరద ఉధృతితో ఎలాంటి ప్రభావం లేకుండా ఉండేందుకు ఇసుకలో కాపర్ షీట్ ఫైల్స్‌లను యంత్రాల సాయంతో అమర్చుతున్నారు. వరద నీటితో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు బరాజ్ ఎనిమిదో బ్లాక్ వరకు వరద నీటి ప్రవాహం రాకుండా మట్టి కరకట్ట పనులు జరుగుతున్నాయి. బరాజ్ దిగువన సీసీ బ్లాక్ అమర్చుతున్నారు. అప్‌స్టీమ్, డౌన్ స్టీమ్‌లో వరద నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఇసుక, రాళ్లను తొలగిస్తున్నారు.

## ఆధారాలన్నీ ధ్వంసం చేశాం

-మొదటి పేజి తరువాయి

వాంగ్మూలంలో వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ పర్యవేక్షణ కోసం 17 కంప్యూటర్లను వినియోగించామని... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రికార్డులను అన్నింటినీ ధ్వంసం చేశామని తెలిపారు. రికార్డులు ధ్వంసం చేసి వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చినట్లు చెప్పారు. ధ్వంసం చేసిన ఆధారాలను నాగోల్, మూసరాంబాగ్ వద్ద మూసీలో పడేశామన్నారు. సీడీఆర్, ఐడీపీఆర్ డేటా మొత్తాన్ని కాల్చేసినట్లు చెప్పారు. ఫార్మాట్ చేసిన ఫోన్లు, పెన్




డ్రైవ్‌లను బేగంపేట నాలాలో పడేశామన్నారు. ఫోన్ ట్యాపింగ్ కోసం కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్ సాఫ్ట్‌వేర్‌ను వినియోగించినట్లు చెప్పారు. 56 మంది ఎస్‌వోటీ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు ట్యాపింగ్ చేశామని... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ట్యాపింగ్ ఆపేయాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఆయన రాజీనామా చేసే ముందు రికార్డులన్నింటినీ ధ్వంసం చేయాలని కూడా ఆదేశించినట్లు చెప్పారు. దాదాపు 1200 మంది ఫోన్లను ట్యాప్ చేసినట్లు ప్రణీత్ రావు వెల్లడించారు. ప్రధాన ప్రతిపక్ష నేతలపై నిఘా పెట్టామని, వారికి వెళ్లే డబ్బును అడ్డగించి పట్టుకునే వారమన్నారు. నేతలు, జడ్జిలు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు అంగీకరించారు. పదిహేడు హార్డ్ డిస్కులలో అత్యంత కీలక సమాచారం ఉందన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 30 మే 2024

## చెరువులు,కుంటలు కబ్జాదారుల నుంచి కాపాడి

# మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలి

### మత్స్యకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడంకి చందు డిమాండ్..





ప్రజావినికిడి,(చెన్నూరు): మే 29,
మత్స్యకారులు,మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని,అడిషనల్ కలెక్టర్,మత్స్య శాఖ ఎ.డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోడంకి చందు మాట్లాడుతూ.జిల్లాలో మత్స్యకారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా భూముల ధరలు పెరిగే సరికి భూకబ్జాదారుల నుండి చెరువులు కుంటలు కాపాడాలి.నాణ్యమైన ఉచిత చేప,రొయ్య పిల్లలు మత్స్యకారులకు అందించాలి.ఉచిత చేప పిల్లల్లో అవకతవకలు జరగకుండా చూడాలి.ప్రతి సొసైటీ అకౌంటులో పది లక్షల రూపాయలు ఇవ్వాలి.మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేయాలి.మత్స్యకారులలో ఉన్న వాడ బలిజ మత్స్యకారులకు సొసైటీ,లైసెన్సులలో ప్రాతినిధ్యం కల్పించి,ప్రభుత్వ పథకాల అందే విధంగా చూడాలి.మృగశిర కార్తెను చేపల పండుగగా జరపాలి.మత్స్యకాలలోని వాడ బలిజలకు సర్వేలు చేసి వాడ బలిజ కుల సర్టిఫికెట్లు అందించాలి.మత్స్యకారుల అభివృద్ధికి బడ్జెట్ 5000 కోట్ల రూపాయలు కేటాయించి ఖర్చు చేయాలి.మత్స్యకారులకు ఇన్సూరెన్స్,ఎక్స్గ్రేషియా సులభతరంగా అందించాలి.50 సంవత్సరాల నుండి మత్స్యకారులకు ప్రతినెల 5000 రూపాయలుపింఛన్ ఇవ్వాలి.మండల,జిల్లా, గ్రామాల్లో చేపల మార్కెట్లు ఏర్పాటు చేయాలి.మత్స్యకారుల విద్య వైద్య రంగాల్లో అభివృద్ధికి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బోడంకి మహేష్ జిల్లా అధ్యక్షులు,జిల్లా కోశాధికారి గగ్గూరి రాజన్న, జిల్లా ఉపాధ్యక్షులు గగ్గూరి రాజేష్,పట్టణ అధ్యక్షులు గగ్గూరి సత్తన్న,పట్టణ ప్రధాన కార్యదర్శి బొడెంకి కుమార్,జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రోళ్ల రాజేష్,సంఘం నాయకులు గగ్గూరి రాజు,నాగుల రమేష్,బద్ది దేవేందర్, తిరుపతి,గుమ్మల శ్రీనివాస్,పాయిరాల రాములు,ఎస్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కుంట్లూర్ లో ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం..



ప్రజావినికిడి,(హయత్ నగర్):
హయత్ నగర్ మండలం కుంట్లూర్ గ్రామంలో ఉన్న బాల త్రిపుర సుందరి దేవాలయంలో శ్రీవల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండి అభిషేకం హెూమాలు కళ్యాణం నిర్వహించారు.
తెలంగాణ వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు వీరయ్య నేతృత్వంలో కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కుంట్లూరులో లోని త్రిపుర సుందరి దేవాలయంలో ఈ కళ్యాణం జరిగినందుకు చాలా సంతోషంగా ఉందని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కళ్యాణంలో వీక్షించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారని అన్నారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తామని అన్నారు.ఈ కళ్యాణ మహోత్సవంలో వరుడు తరుపున దుగ్గ శివకుమార్ పార్వతి,వధువు తరుపున సత్యప్రసాద్ రోజా రమణి దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొన్నారు.దశమ వార్షికోత్సవ సందర్భంగా ధర్మకర్తలు నిర్మాణ దాతలు పుర ప్రముఖులు అంగరంగ వైభవంగా ఈ కళ్యాణంలో పాల్గొని వారి ఆశీస్సులతో ఈ కార్యక్రమము నిర్వహించినందుకు చాలా సంతోషంగా ,ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మాణ దాతలు దుగ్గ శివకుమార్ పార్వతి, ఉపాధ్యక్షులు రాజశేఖర్,ప్రధాన కార్యదర్శి నందీశ్వర్, సంయుక్త కార్యదర్శి నరేందర్,కోశాధికారి శైలపతి,కార్యవర్గ సభ్యులు జగదీశ్వర్ మహేష్ రోజా రమణి, గౌరవ అధ్యక్షులు విశ్వేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద్ నగర్ లో ఘనంగా ఐరా చిల్డన్స్ క్లినిక్ ప్రారంభోత్సవం...

ప్రజావినికిడి,(నాగోల్):
నాగోల్ డివిజన్ పరిధిలోని ఆనంద్ నగర్ చౌరస్తాలో ప్రోపరైటర్,కన్సల్టెంట్ పీడీయిషన్ డాక్టర్ ఎం. సౌమ్యారెడ్డి, కన్సల్టెంట్ ఆర్థోపిడిషన్ డాక్టర్ ఆర్.యశ్వంత్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐరా చిల్డ్రన్స్ క్లినిక్ ను ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్థానిక కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ బుధవారం నాడు ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ డాక్టర్ సౌమ్య రెడ్డి మాట్లాడుతూ,మా వద్ద జనరల్ పీడియాట్రిక్స్, వాక్సినేషన్, న్యూ బార్న్ కేర్,లాబ్ అండ్ ఫార్మసీ సేవలు ఎంతో అనుభవజ్ఞులైన డాక్టర్ల చేత లభిస్తుందని అన్నారు. సామాన్య ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని



అన్నారు.అందుబాటు ఫీజు ఉంటుందన్నారు. చిల్డ్రన్ కేర్ మా వద్ద 0 నుండి 18 ఏళ్ల వరకు ఉంటుందని తెలిపారు. కావున ఈ పరిసర ప్రాంత ప్రజలు మా సేవలను వినియోగించుకోవాల్సిందిగా కోరారు.ఈ



కార్యక్రమంలో డాక్టర్ సౌమ్య,డాక్టర్ యశ్వంత్ రెడ్డి,డాక్టర్ దినేష్ రెడ్డి,రావుల శ్రీనివాస్ గౌడ్,దినేష్ రెడ్డి,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల అలసత్వం...

### ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం చేయవద్దు..

### వాజేడు టీఎస్ మీడియా మండల అధ్యక్షుడు తిప్పనపల్లి రాజు..




ప్రజావినికిడి,(వాజేడు):మే29:
తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ టెన్త్,ఇంటర్,వసతి గృహాలకు వెళ్లే విద్యార్థిని,విద్యార్థులు ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది.విద్యా సంవత్సరం మొదటిలో వివిధ కోర్సుల్లో చేరే విద్యార్థులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తహసీల్దార్ కార్యాలయంలో పొందాల్సి ఉంటుంది. విద్యార్థులు కుల, ఆదాయ పత్రాల కోసం తహసీల్దారు కార్యాలయం బాట పడుతున్నారు.ధ్రువీకరణ పత్రాల జారీ ఆలస్యం అవుతోంది. దీనివల్ల విద్యార్థులు ఇబ్బంది పడకుండా పత్రాల జారీ వేగవంతం చేయాలనీ వాజేడు టీఎస్ మీడియా మండల అధ్యక్షుడు తిప్పనపల్లి రాజు తహసిల్దార్ కు వివరించారు.

## రఫా సరిహద్దు సమస్యపై ఐక్యరాజ్యసమితి చర్యలు తీసుకోవాలని

# బాలల హక్కుల కార్యకర్త ఇమ్రాన్ లేఖ..

ప్రజావినికిడి,(శంషాబాద్):మే 29,
రఫా సరిహద్దు సమస్యను పరిష్కరించడానికి ఐక్యరాజ్యసమితి యునిసెఫ్ తక్షణమే చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల కార్యకర్త ఇమ్రాన్ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. గాజా పిల్లలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని,రఫా సరిహద్దు క్రాసింగ్ ఆంక్షలు ఈ సమస్యను మరింత ఉధృతం చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.గాజా పట్టణం నుండి ఈజిప్టు లోని రఫా సరిహద్దు క్రాసింగ్ ద్వారా ప్రవేశం నిర్గమనం ఆంక్షలు ఎదుర్కొంటోంది. దీనివల్ల మౌలిక వైద్య సదుపాయాలు,విద్యా అవకాశాలు,ప్రాథమిక మానవతా సహాయం అందక గాజా పిల్లలు తీవ్రంగా నష్టపోతున్నారు.రఫా సరిహద్దు మూసివేతలు మరియు పరిమిత ప్రవేశం గాజా ప్రజల ఆరోగ్యం అలాగే సంక్షేమంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అన్నారు.ఈ సమస్యను



పరిష్కరించడానికి గాజా పిల్లల హక్కులను పరిరక్షించడానికి, ఐక్యరాజ్యసమితి అలాగే యునిసెఫ్ మౌలిక చర్యలు తీసుకోవాలని ఈ కార్యకర్త కోరారు.రఫా సరిహద్దు క్రాసింగ్‌ను వెంటనే మరియు శాశ్వతంగా తెరవాలని, పిల్లలకు అవసరమైన వైద్య అలాగే విద్యా వనరులు నిరంతరాయంగా అందించాలనిఆయన విజ్ఞప్తి చేశారు.ఈ ఆంక్షల కారణంగా గాజా పిల్లలు తమ ఆరోగ్య,విద్య,అలాగే సురక్షిత వాతావరణం వంటి మౌలిక హక్కులను కోల్పోతున్నారు.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ఐక్యరాజ్యసమితి మరియు యునిసెఫ్ ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమస్యపై ఐక్యరాజ్యసమితి మరియు యునిసెఫ్ మౌలిక చర్యలు తీసుకుంటే,గాజా పిల్లల జీవితాలలో ఎంతో మార్పు తీసుకురాగలవని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నియోజకవర్గ పరిధిలోని వరదనీటి సమస్యలు పరిష్కరిస్తా..

### ఎప్పటికి ప్రజలకు అందుబాటులో ఉంటా:ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
బుధవారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని హైకోర్టు కాలనీ అలాగే బి.డి.ఎల్.కాలనీ వాసుల విన్నపం మేరకు అట్టి కాలనీ నందు పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ పక్క కాలనీ నుండి వచ్చే వరదనీరు వల్ల మా యొక్క కాలనీల నందు



ఇండ్లు,కమ్యూనిటి కేంద్రాలు,దేవాలయం నీట మునగడం జరుగుతుంది అని తెలిపారు.కావున నూతన ట్రంక్ లైన్ నిర్మాణం చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,మీ యొక్క కాలనీ సమస్యల మీద నాకు పూర్తి అవగాహన ఉందని తెలిపారు.గతంలోనే ట్రంక్ లైన్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.అయితే అట్టి ట్రంక్ లైన్ నిర్మాణంలో భాగంగా పక్కన ఉన్న ఒక ప్రైవేట్ యాజమాన్యం స్థలం అడగడం జరిగింది.వారు నిరాకరించడం జరిగింది.దానితో కొంత మేర పనులు ఆలస్యం జరిగింది అని తెలిపారు.అప్పుడే అక్కడికి విధి నిర్వహణలో భాగంగా అధికారులు అక్కడికి రావడం జరిగింది.నూతన ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా ఎత్తుపల్లాలు చూసుకొని పనులు చేయాలని అధికారులకు సుధీర్ రెడ్డి సూచించారు.ఈ పనుల్లో బాగంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరడం జరిగింది.నియోజకవర్గ పరిధిలోని వరదనీటి సమస్యలు తప్పకుండా పరిష్కారం చేయడం జరుగుతుందని,అట్టి పనుల్లో కొంత జాప్యం జరుగుతోందని వాటికి కాలనీవాసులు తమ సహాయ,సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీ.హెచ్.ఎం.సీ.ఈ.ఈ.రమేష్ బాబు,ఏ.ఈ.చంద్రశేఖర్ రెడ్డి,నాయకులు దీపావళి శ్రవణ్,దీపావళి శ్రీకాంత్,కాలనీవాసులు సుధీర్ రెడ్డి,శ్రీనివాస్,మోహన్ రెడ్డి,మురళి,శంకర్ రెడ్డి,చంద్రశేఖర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడి వేధింపులతో ప్రియురాలు ఆత్మహత్య

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ప్రియుడి వేధింపులతో ప్రియురాలు ఆత్మహత్య చేసుకున్న దారుణ సంఘటన జీడిమెట్ల పోలీసుస్టేసన్ పరిధిలోని న్యూ ఎల్బీనగర్ లో చోటు చేసుకుంది. షాపూర్ నగర్, ఎన్ ఎల్బీనగర్‌లో నివాసం ఉండే అఖిల (22) అనే అమ్మాయిని అదే ప్రాంతంలో నివాసం ఉండే అఖిల్ సాయిగౌడ్ 8 సంవత్సరాలుగా ప్రేమిస్తున్నాడు. తొలుత అఖిల ప్రేమను తిరస్కరించడంతో చనిపోతానని అఖిల్ గౌడ్ బెదిరించడంతో తప్పని పరిస్దితిలో



అఖిల ప్రేమించింది.
ఈ మధ్య అఖిల్ గౌడ్ అఖిలతో చిన్నచిన్న విషయాలపై గొడవపడి రోడ్డుపై వేధించడం ప్రారంభించాడు. పెళ్ళి చేసుకోనని తేల్చిచెపడంతో అఖిల తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆరు పేజీల సూసైడ్ నోట్ రాసి చనిపోయింది. భాదితురాలి తండ్రి కుమార్ (54) ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అఖిల్ గౌడ్ ను కఠినంగా శిక్షించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జర్నలిస్టులను గుర్తించాలి

### తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు -కందుకూరి యాదగిరి



**సూర్యాపేట ప్రతినిధి: మే 28, ప్రజావినికిడి:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో గుర్తించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి బుధవారం విడుదల చేసిన ఒక ప్రత్యేక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచ నలుమూలలకు తెలిసేలా చేసింది జర్నలిస్టులు మాత్రమే అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు వ్యాపారస్తులు కవులు కళాకారులు రచయితలు ఇలా సబ్బండ వర్గాల వారు చేసిన ఉద్యమాలను చూసి నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించడం దాని వెనుక ముమ్మాటికి జర్నలిస్టుల పాత్ర మాటలకు అందనిది అన్నారు. రాష్ట్రంలో అన్ని జర్నలిస్టు సంఘాల వారు ప్రత్యక్ష పరోక్ష ఉద్యమాలలో పాల్గొని రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారకులు అయిన సంగతి ప్రస్తుత ప్రభుత్వాలు ప్రభుత్వాలు మర్చిపోవద్దు అని యాదగిరి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలైనా రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టుల బతుకులు మాత్రం ఏమీ మారలేదు అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యచరణ తెలిపారు.ఇందుకోసం జర్నలిస్టులు అందరూ సంఘాలకు అతీతంగా సమయాత్తం కావాలని పిలుపునిచ్చారు

## ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు కేసులో... నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ప్రజాభవన్‌కు వచ్చిన బాంబు బెదిరింపు కేసులో పంజాగుట్ట పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రజాభవన్‌లో బాంబు పెట్టామని.. కాసేపట్లో పేలబోతుందని నిన్న పోలీసులకు ఫోన్ చేశాడు. అప్రమత్తమైన పోలీసులు ప్రజాభవన్‌ను జల్లెడ పట్టారు. రెండు గంటలకు పైగా తనిఖీలు చేసి... ఫేక్ కాల్‌గా గుర్తించారు.ఈరోజు నిందితుడు శివరామకృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతను మద్యం సేవించి కంట్రోల్ రూంకు ఫోన్ చేసినట్లు గుర్తించారు. శివరామకృష్ణ ముషీరాబాద్‌లో ఉంటున్నాడు. అతనిని గుంటూరు జిల్లా వాసిగా గుర్తించారు.

## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బెదిరింపు ఫోన్లు



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** తనకు వివిధ ఫోన్ నెంబర్ల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయని... తనను చంపుతామంటూ బెదిరిస్తున్నారని గోషామహల్ ఎమ్మెల్యే, బీజేపీ నేత రాజాసింగ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తనకు ఇలాంటి బెదిరింపులు రావడం ఇదే మొదటిసారి కాదన్నారు.ఈ బెదిరింపులపై గతంలోనూ తాను ఫిర్యాదు చేశానని... కానీ పోలీసులు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ తనకు వచ్చిన బెదిరింపులపై పోలీసులకు తెలియజేయడం బాధ్యతగా భావిస్తున్నానన్నారు.తనకు వచ్చిన బెదిరింపులకు సంబంధించిన ఫోన్ నెంబర్లను రాజాసింగ్ ట్వీట్‌లో వెల్లడించారు. ప్రధాని మోదీ, పీఎంవో ఇండియా, అమిత్ షా, కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, తెలంగాణ డీజీపీ, హైదరాబాద్ సిటీ పోలీస్, తెలంగాణ సీఎంవోలను ఆయన ట్యాగ్ చేశారు.

## తెలంగాణ చిహ్నాం, గీతంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
రాష్ట్ర చిహ్నాం తుది రూపుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష చేశారు. బుధవారం జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో జరిగిన ఈ సమీక్షలో కళాకారుడు రుద్ర రాజేశం, మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, జేఏసీ నేత రఘు, వేం నరేందర్ రెడ్డి, కొందరు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.తెలంగాణ పోరాటం, అమరుల త్యాగాలు ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నాన్ని రూపొందితస్తున్నారు. ఇక, రాష్ట్ర గీతం రూపకల్పనపై కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణిలతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలు సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన తుది దశకు చేరుకున్నట్లు కీరవాణి తెలిపారు. ఆవిర్భావ వేడుకల్లోనే తెలంగాణ గీతం, లోగోను ఆవిష్కరించనున్నారు.

# 3 నుంచి బడిబాట




**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచేందుకుగానూ జూన్ 3 నుంచి బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నారు. జూన్ 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానుండగా, బడిబాట కార్యక్రమంలో భాగంగా వచ్చే నెల 19 వరకు రోజుకో కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ షెడ్యూల్ ప్రకటించింది. బడిబాట కార్యక్రమంలో భాగంగా జూన్ 3 నుంచి 11 వరకు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని అంగన్‌వాడీ కేంద్రాలలో ఐదేళ్లు పైబడిన పిల్లలను గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతిలో చేర్పించడం, బడి ఈడు పిల్లలు, బాలలు, బాలకార్మికులు, బడి బయటి పిల్లలను గుర్తించి స్కూళ్లలో చేర్పిస్తారు.
బడిబాట కార్యక్రమంలో తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసి పిల్లలను పాఠశాలల్లో చేర్పించనున్నారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్‌వాడీ టీచర్లతో మాట్లాడి, పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని వసతులు కల్పించడంతో పాటు ఇంగ్లీష్ మీడియం బోధన అందిస్తుండడంతో ప్రవేశాలు పెంచేలా పాఠశాల విద్యాశాఖ కార్యాచరణ రూపొందించింది. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందిస్తున్నారు. దాంతో పిల్లల చదువు కోసం తల్లిదండ్రులపై ఎలాంటి ఆర్థిక భారం పడకపోగా, విద్యార్థులకు నాణ్యమైన విద్య లభించనుంది.

**జూన్ 12 నుంచి నిర్వహించే కార్యక్రమాలు**

12వ తేదీ : వెల్‌కం డే..పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలి. పాఠశాలను సుందరీకరించి, పండుగ వాతావరణంలో పిల్లలకు ఆహ్వానం పలకాలి.
13 : ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యుమరసీ(ఎఫ్ఎల్ఎన్)
14 : సామూహిక అక్షరాభ్యాసం%ొ%ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించి వారి సమక్షంలో అక్షరాభ్యాసం పండుగలా చేయించాలి.
15 : ప్రత్యేక అవసరాల పిల్లలకు ఎన్‌రోల్‌మెంట్ నిర్వహించాలి,బాలికల విద్య, కెరియర్ గైడెన్స్ ఇవ్వాలి.
18 : పాఠశాలల్లో మొక్కలు నాటడం, రెండు భాషల్లో ముద్రిస్తున్న పుస్తకాల గురించి వివరించాలి.
19 : స్పోర్ట్ డే..విద్యార్థులకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, ఫుట్‌బాల్ వంటి ఆటలు ఆడించాలి.

## ప్రణీతరావు వాంగ్మూలంలో సంచలన విషయాలు..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
హైదరాబాద్ ఫోన్ ట్యాపింగ్ దర్యాప్తులో అనేక సంచలనాత్మక విషయాలు బయటపడుతున్నాయివిచారణలో ప్రణీతరావు ఇచ్చిన వాంగ్మూలంలో 1200 మంది ఫోన్లను ట్యాప్ చేసినట్లు పేర్కొన్నారు. జడ్జీలు,రాజకీయ నేతలు ప్రతిపక్ష నేతలు వాళ్ల కుటుంబ సభ్యులు, మీడియా పెద్దలు, జర్నలిస్టులు రియల్ ఎస్టేట్6 వ్యాపారులు, వ్యాపారవేత్తలు ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేస్తున్న వారి ఫోన్లు ట్యాప్ చేసినట్లు పేర్కొన్నారు.6 ప్రణీతరావు 8 ఫోన్ల ద్వారా ఎప్పటికప్పుడు6 సిబ్బందితో టచ్‌లో ఉండేవారు.67ఆయనకు అధికారికంగా మూడు ఫోన్లు కేటాయించిగా అనధికారికంగా ఐదు ఫోన్లతో ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసేవారు. ఆర్థిక ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేస్తున్న వాళ్ళ డబ్బులు ఎప్పటికప్పుడు పట్టుకున్నామని తెలిపారు.అలా పట్టుకున్న డబ్బు మొత్తాన్ని ఎవరికి అనుమానం రాకుండా హవాలా



నగదు అంటూ రికార్డుల్లో చూపించామని ప్రణీతరావు వాంగ్మూలంలో పేర్కొన్నారు.ఫోన్ ట్యాపింగ్‌ల కోసం కన్వర్జెన్సీ ఇన్నోవేషన్ ల్యాబ్ సహాయం తీసుకున్నామని తెలిపారు.ఆ ల్యాబ్‌కు సంబంధించిన శ్రీనివాస్,అనంత్ ల సహాయంతో ట్యాపింగ్ విస్తృతంగా చేశామన్నారు. ప్రభాకర్ రావు సహాయంతో 17 సిస్టమ్స్ ద్వారా ట్యాపింగ్‌కు పాల్పడ్డామని, రెండు లాకర్ రూమ్‌లో 56 మంది సిబ్బందిని ఏర్పాటు చేసి ట్యాపింగ్ చేసినట్లు చెప్పారు. ఎన్నికలు ముగిసిన మరుసటి రోజు నుంచి ట్యాపింగ్ ఆపేసామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ట్యాపింగ్ మొత్తాన్ని ఆపివేయాలని ప్రభాకర్ రావు చెప్పారన్నారు. ఆయన రాజీనామా చేసి వెళ్ళిపోతూ టైపింగ్ సంబంధించిన సమాచారం ధ్వంసం చేయాలని ఆదేశించారన్నారు.
ప్రభాకర్ రావు ఆదేశాలతో 50 కొత్త హార్డ్ డిస్కులను తీసుకువచ్చామని, పాత వాటిలో కొత్త హార్డ్ డిస్కులు ఫిక్స్ చేసామని ప్రణీతరావు తెలిపారు. 17 హార్డ్ డిస్క్‌లో అత్యంత కీలకమైన సమాచారం ఉందని, ఆ హార్డ్ డిస్కులను కట్టర్‌తో కట్ చేసి ధ్వంసం చేసామన్నారు. పెద్ద ఎత్తున ఉన్న సీడీఆర్‌తో ఐడీపీఆర్ డాటా మొత్తాన్ని కూడా కాల్చివేసామని, పెన్ డ్రైవ్‌లు, హార్డ్ డిస్క్ ల్యాప్‌టాప్స్ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు ఉన్న డాటా మొత్తాన్ని ఫార్మాట్ చేసినట్లు చెప్పారు. ధ్వంసం చేసిన హార్డ్ డిస్కులు అన్నింటినీ నాగోల్ మూసారంబాగ్ మూసిలో పడవేసామని, ఫార్మట్ చేసిన సెల్ ఫోన్లు పెన్ డ్రైవులు అన్నింటిని బేగంపేట నాలో పడేశామని ప్రణీతరావు తన వాంగ్మూలంలో పేర్కొన్నారు.

## ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్.. ఇవే కాదు.. జూన్ 1 తర్వాత రూల్స్‌లో బోల్డన్ని మార్పులు



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
మన నిత్యజీవితంపై ప్రభావం చూపే బోల్డన్ని నిబంధనల్లో మరో రెండు రోజుల్లో మార్పులు జరగనున్నాయి. వీటిలో గ్యాస్ వినియోగం, బ్యాంకు సెలవులు, ఆధార్ అప్‌డేట్, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి ఉన్నాయి. వాటి గురించి తెలుసుకోవడం ద్వారా తర్వాత ఇబ్బంది పడకుండా ముందస్తుగా ప్లాన్ చేసుకునే అవకాశం ఉంటుంది.జూన్ 1 నుంచి డ్రైవింగ్ లైసెన్స్ జారీ విషయంలో అతిపెద్ద మార్పు కనిపించనుంది. ఇకపై డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఆర్టీఏ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ప్రైవేటు డ్రైవింగ్ శిక్షణ సంస్థలే ఇకపై డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేస్తాయి. ఈ మేరకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ ఇటీవల ప్రకటించింది.కాలుష్య నివారణలో భాగంగా దాదాపు 9 లక్షల ప్రభుత్వ వాహనాలను దశల వారీగా స్క్రాప్‌గా మారుస్తారు.అతి వేగంగా వాహనం నడిపితే రూ. 1000 నుంచి రూ. 2 వేల వరకు జరిమానా. పిల్లలు డ్రైవ్ చేస్తూ పట్టుబడితే రూ. 25 వేల జరిమానా. దీనికి అదనంగా వాహన యజమాని రిజిస్ట్రేషన్ కార్డు రద్దు. వాహనం నడిపిన మైనర్‌కు 25 ఏళ్లు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ జారీచేయకుండా నిషేధం. ఎల్పీజీ సిలిండర్ ధరలను గ్యాస్ కంపెనీలు సవరిస్తాయి. మేలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గాయి. జూన్‌లోనూ మరింత తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. జూన్ 1 నుంచి పెట్రోలు, డీజిల్ ధరలు కూడా రోజువారీ సవరించే అవకాశం ఉంది.

## ఏసీబీ కస్టడీకి ఏసీపీ ఉమామహేశ్వరరావు



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టైన హైదరాబాద్ సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావును బుధవారం ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. అక్రమాస్తుల వివరాలను వెలికి తీసేందుకు ఏసీపీని తమ కస్టడీకి అప్పగించాలంటూ అధికారులు దాఖలు చేసిన పిటిషన్ పై ఏసీబీ కోర్టు సానుకూలంగా స్పందించింది. అయితే, పది రోజుల కస్టడీ కోరగా.. మూడు రోజులు మాత్రమే కస్టడీకి అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది.
ఈ నెల 22న ఏసీపీ ఉమామహేశ్వరరావు నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. ఈ సోదాల్లో రూ.3.95 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించినట్లు తెలిపారు. దీంతో ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో ఏసీపీని అదుపులోకి తీసుకున్నారు. నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టగా.. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు ఏసీపీని చంచల్‌గూడ జైలుకు తరలించారు. తాజాగా, జైలు నుంచి ఏసీపీ ఉమామహేశ్వరరావును ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613



# అగ్నిప్రమాదాలు మానవ తప్పిదాలు!

**ప్రజావినికిడి,(హైదరాబాద్):మే 29:**
ఢిల్లిలో ఒక ప్రైవేటు ఆస్పత్రిలో ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించి ఏడుగురు నవజాత శిశువులు మరణించారు.మరో 12 మందిని అగ్ని మాపక దళం వారు రక్షించారు. వేసవి కారణంగా ఏసీ లు, ఇతర కరంట్ సంబంధిత సౌకర్యాల వల్ల విద్యుత్ వాడకం ఎక్కువై షార్టు సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని చెబుతు న్నారు.
ఒక్క ఢిల్లిలోనే కాక, దేశంలోని ప్రధాన నగరా లన్నింటిలోనూ ఇదే పరిస్థితి. దేశ వ్యాప్తంగా 37 నగరా ల్లో ఉష్ణోగ్రత 45 డిగ్రీలకు మించి ఉందనీ,కొన్ని చోట్ల 50 డిగ్రీలకు చేరుకుందని అధికారులు చెబుతున్నారు. గృహాల్లో కరంట్ వాడకం పెరగడాన్ని అదేదో తప్ప యినట్టు పరి గణిస్తూ ఉం టారు. ఉక్కపోత కారణంగా ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు వేసుకోనిదే జీవించడం కష్ట మని ప్రజలు వాపో తున్నారు. అయితే, ఆస్పత్రులు,పెద్ద పారిశ్రామిక సంస్థ ల్లో జనరేటర్లు ఉన్నా, లోడ్ షెడ్డింగ్ తప్పడం లేదం టు న్నారు. దాదాపుగా ఇదే రోజున గుజ రాత్ రాజ్‌కోట్ జిల్లాలో గేమింగ్ జోన్‌లో సంభవించిన అగ్ని ప్రమాదంలో తొమ్మిది మంది పిల్లలతో సహా 27 మంది మరణించారు. షార్టు సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని నిర్వాహకులు చెబుతున్నారు. ఇది పూర్తిగా మానవ తప్పిదమేననీ, నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకుని ఉండి ఉంటే ఈ ప్రమాదం సంభవించి ఉండే ది కాదని స్థానికులు పేర్కొంటున్నారు. రాజ్‌కోట్ ప్రమాదం లో అధికారుల తీరుపై రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించే భవన ప్రారంభానికి హాజరై నట్టు ఆధారాలు ఉన్నా యనీ, ఫైర్‌సేఫ్టీ నిబంధనలు లేకుండా గేమింగ్ కార్యక్ర మానికి అనుమతి ఎలా ఇచ్చా రని అధికారులను హైకోర్టు తీ వ్రంగా మందలించింది. ఈ రెండు ప్రమా దాల్లో మా నవ తప్పిదం స్పష్టంగా క నిపిస్తోంది. చాలావరకు మానవ తప్పి దాల వల్లనే అగ్ని ప్రమాదాలు సంభ విస్తుంటాయన్నది జగద్విదితం.ఆస్పత్రుల్లో ప్రమా ణాలు పాటించకపోవడం వల్లనే ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రతి ఆస్పత్రిలో అగ్ని మాపక యంత్రాలు ఉండాలి. ఆస్పత్రులే కాదు, పెద్ద ఫ్యాక్టరీలు, కర్మా గారాల్లో అగ్నిమాపక యూనిట్లు ఉండాలి, వాటికి లైసెన్స్‌లు జారీ చేసేటప్పుడు ఇవన్నీ తనిఖీ చేసి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి. కోల్‌కతాలో ఆ మధ్య ఇదే మాది రిగా షార్టు సర్క్యూట్ వల్ల ఘోరమైన ప్రమాదం సంభ వించింది. అగ్ని ప్రమాదాల్లో అధిక భాగం మాన వ తప్పిదాలేనని స్పష్టంగా తేలుతోంది. మునిసిపల్ ,కార్పొరేషన్ కార్యాల యాల్లో అవినీతి కారణంగానే నిర్వాహకులు సులభంగా నో అబ్జెక్షన్ సర్టిఫి కెట్లను సంపాదించగలు గుతున్నా రన్నది. బహిరంగ రహస్యం. అన్ని చోట్లా ఇదే కారణం గా ఫైర్ సేఫ్టీ చర్యలను గాలికి వదిలేసి విశృం ఖలంగా అనుమతులు ఇస్తున్నారన్నది బహిరంగ రహస్యం. కరోనా సమయంలో విజయవాడలోని ఒక ఆస్పత్రిలో అగ్నిప్రమాదం సంభవించి రోగులు పలు వురు మర ణించారు.
ఫ్యాక్టరీల్లో, పరిశ్రమల్లో సంభ వించే ప్రమా దాలు వేరు.ఆస్పత్రుల్లో జరిగే ప్రమా దాలు వేరు. ఆస్ప త్రుల్లో సిబ్బంది ఎక్కువ మంది ఉంటారు. పర్యవేక్షణ ఎక్కువ ఉంటుంది. అయినా ప్రమాదాలు సంభవి స్తున్నా యంటే మానవ నిర్లక్ష్యమే కారణమని స్పష్టం అవుతోంది. ఆస్పత్రుల్లో వైద్యు లనూ, ఇతర సిబ్బందిని సస్పెండ్ చేసినంత మాత్రాన పోయిన పిల్లల ప్రాణాలు తిరిగి వస్తాయా? ఈ సస్పె న్షన్లన్నీ తాత్కా లికమే. పిల్లల భద్రత విషయంలో తల్లితండ్రులకే కాదు, సమాజంలో అందరికీ బాధ్యత ఉంది.పిల్లలను స్కూలు నుంచి తీసుకుని వచ్చే వ్యాన్‌లు ప్రమాదాలకు గురవు తున్న సంఘటనలు ఎన్నో ఉంటున్నాయి.
అన్నింటికన్నా అగ్నిప్రమాదాలు తీవ్రమైనవి. వీటిని నివారించేందుకు ఎక్కడికక్కడ చర్యలు తీసుకోవాలి. ఢిల్లిలో జరిగిన ప్రమాదంలో అగ్నిమాపక సిబ్బందే కాకుండా,స్థానికులు సాయం అందించడం వల్ల అగ్ని కీలల్లో చిక్కుకున్న పిల్లలు బయటపడ్డారు. అగ్నిప్రమా దాల నివారణకు ఆస్పత్రులపై తరచు తనిఖీలను నిర్వహించాలి.

## 'ఆకలి-రహిత' 'ప్రపంచం' సాధన దిశగా మలబార్ గ్రూప్ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా

# ప్రతి రోజు 51,000 పోషకాహార ప్యాకెట్లను పంపిణీ చేయడానికి నిర్ణయం






ప్రజావినికిడి,(హైదరాబాద్):
మలబార్ గ్రూప్ ప్రారంభించి, కొనసాగిస్తున్న సామాజిక సేవా కార్యక్రమం 'ఆకలి-రహిత ప్రపంచం'ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ నిరుపేదలకు పుష్టికరమైన భోజనాన్ని అందిస్తున్నారు.ఇకపై ఈ కార్యక్రమం మరింత మంది ప్రజలకు అలాగే నగరాలకు విస్తరించబడుతుంది. ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్-2 జీరో హంగర్ ప్రోగ్రాంకు మద్దతుగా ప్రారంభించబడిన ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం కింద ప్రస్తుతం 31,000 ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయబడుతున్నాయి. ఇకపై ఈ సంఖ్యను పెంచుతూ 51,000 పుష్టికరమైన ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయబడతాయి.మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ హిమాయత్ నగర్ స్టోర్ లో,మే 28వ తేదీన జరిగిన'వరల్డ్ హంగర్ డే' ఈకార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్ గుప్తా,ఈ విస్తరణ ప్రణాళికను అధికారికంగా ప్రారంభించారు. నంషిద్ పి.కె రిన్స్ రాజు అసిస్టెంట్ స్టార్ హెడ్స్ స్టోర్ హెడ్,ఈ కార్యక్రమానికి అతిథులకు స్వాగతం పలికి,కృతజ్ఞతలు తెలియజేసారు.ప్రస్తుతం ఈ కార్యక్రమం గల్ఫ్ దేశాల్లోని కొన్ని కేంద్రాలతో పాటు,కేంద్ర పాలిత ప్రాంతాలతో సహా 16 రాష్ట్రాలలో విస్తరించి ఉన్న 37 నగరాల్లో అమలు చేయబడుతోంది. ప్రస్తుత విస్తరణలో భాగంగా,ఈ కార్యక్రమం ఇప్పుడు 16 రాష్ట్రాల్లోని 70 నగరాల్లో చేపట్టబడుతుంది. అంతే కాకుండా, ప్రపంచంలోనే అతిపెద్ద స్థాయి బంగారు గనులకు ప్రసిద్ధి చెందిన ఆఫ్రికన్ దేశం జాంబియాలోని పాఠశాల విద్యార్థులకు సైతం ఈ కార్యక్రమం ద్వారా సేవలు అందించాలని మలబార్ గ్రూప్ యోచిస్తోంది.ఈ సందర్భంగా శ్రీ ఎంపి అహ్మద్ మాట్లాడుతూ "మన చుట్టూ చాలా మంది వ్యక్తులు ఆకలితో అలమటిస్తున్నారు, వారు రోజుకు కనీసం కడుపునిండా ఒకసారి భోజనం చేయడానికి ఎంతో కష్టపడుతున్నారు. మన ప్రపంచం నుండి ఆకలిని తరిమివేయడానికి కృషి చేస్తున్న ప్రభుత్వాలు మరియు ఏజెన్సీలకు మద్దతుగా మేము ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాము అన్నారు.
సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో అత్యంత గుర్తింపు పొందిన ఎన్.జి.ఓ'థనల్- దయా రిహాబిలిటేషన్ ట్రస్ట్'సహాయంతో 'హంగర్ ఫ్రీ వరల్డ్ ప్రోగ్రామ్' అమలు చేయబడుతుంది. వివిధ ప్రాంతాల్లో, పరిశుభ్రమైన వాతావరణంలో,ఎంతో నైపుణ్యం కలిగిన చెఫ్‌ల ద్వారా పౌష్టికాహారాన్ని తయారు చేసేందుకు ఆధునిక వంటశాలలు ఏర్పాటు చేయబడ్డాయి. మలబార్ గ్రూప్ అలాగే థనల్ వాలంటీర్లు వీధులు పట్టణ శివారు ప్రాంతాలలో నిరుపేదలను గుర్తించి, ఆహార ప్యాకెట్లను వారి ఇంటి వద్దకే తీసుకుని వచ్చి అందిస్తారు.సమాజంలో ఆకలికి సంబంధించి సామాజిక ఆర్థిక కారణాలను అంచనా వేయడానికి మా ఎన్.జి.ఓ వాలంటీర్లు లబ్ధిదారులను సర్వే చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా,మలబార్ గ్రూప్ థనల్ కలిసి,పేద మరియు అనాథ వృద్ధ మహిళలను గుర్తించి, వారికి ఉచిత ఆహారం, వసతి ఇతర ఆరోగ్య సంరక్షణను అందించడానికి ఇప్పటికే గ్రాండ్ మా హోమ్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. అలాంటి రెండు "గ్రాండ్ మా హోమ్"లను బెంగళూరు, హైదరాబాద్‌లో ఏర్పాటు చేశారు. చెన్నై,కోల్‌కతా,ఢిల్లీ, ముంబై,కేరళలోని కొన్ని ఎంపిక చేసిన నగరాల్లో ఇలాంటి 'హోమ్'లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. నిర్లక్ష్యానికి గురైన మరియు అనాథ మహిళలకు గౌరవంగా జీవించడానికి ఈ హోమ్స్ అవకాశం కల్పిస్థాయి.వీధి బాలల ప్రాథమిక విద్య కోసం గ్రూప్ మైక్రో లెర్నింగ్ ప్రోగ్రామ్‌ను కూడా ప్రారంభించింది. ఇవి మాత్రమే కాకుండా,మలబార్ గ్రూప్ ఇతర సాంఘిక సంక్షేమం అలాగే వైద్య సంరక్షణ అలాగే విద్యార్థినులకు విద్య పేదల ఇళ్ల నిర్మాణానికి పాక్షికంగా మద్దతు అందించడం వంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో సైతం చురుకుగా పాల్గొంటుంది. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ తో సహా, మలబార్ గ్రూపులోని వివిధ వ్యాపార విభాగాల నుండి వచ్చే లాభాలలో ఐదు శాతాన్ని సామాజిక సేవ మరియు సంక్షేమ కార్యకలాపాల కోసం కేటాయిస్తుంది. ఇటువంటి సామాజిక సంక్షేమ కార్యక్రమాల కోసం ఇప్పటికే 246 కోట్ల రూపాయలను మలబార్ గ్రూప్ ఖర్చు చేసింది.

## ఆకలి రహిత ప్రపంచం సాధనలో మలబార్ గ్రూప్..

### లాభాల్లో ఐదు శాతం ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు...




ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
వ్యాపార రంగంలో మలబార్ గ్రూప్ పోటీతత్వానికి నిలబడి వచ్చిన లాభాలలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేయడం అభినందనీయమని వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. వనస్థలిపురం బ్రాంచ్ మలబార్ గ్రూప్‌లో మంగళవారం బ్రాంచ్ మేనేజర్ నాగరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సామాజిక సేవా కార్యక్రమం 'ఆకలి' రహిత ప్రపంచం' కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,స్టోర్ హెడ్ ఇషాక్,కస్టమర్ శంకర్ లతో కలసి వరల్డ్ హంగర్ డే లోగోను విడుదల చేశారు. మలబార్ గ్రూప్ అర్జించిన లాభాల్లో ఐదు శాతం ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెడుతూ, ప్రతిరోజూ నిరుపేదలకు పౌష్టిక పోషక భోజనాన్ని అందిస్తున్నారు.ఇప్పటికి అందిస్తున్న 31 వేల ఆహార ప్యాకెట్లను ఇకనుంచి 51వేల పౌష్టిక ఆహార ప్యాకెట్లకు పెంచుకుంటూ పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు.ప్రపంచం నుండి ఆకలిని తరిమి వేయడానికి కృషి చేస్తున్న ప్రభుత్వాలు, ఏజెన్సీలకు మద్దతుగా మేము ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మలబార్ గ్రూప్ స్పష్టం చేసింది.మలబార్ గ్రూప్,థనల్ నిలంటీరు వీధులు,పట్టణ శివారు ప్రాంతాలలో నిరుపేదలను గుర్తించి, ఆహార ప్యాకెట్లను వారి ఇంటి వద్దకే తీసుకుని వచ్చి అందించడం జరిగింది.

## కాంగ్రెస్‌తో పర్మినెంట్ పెళ్లేమీ కాలేదు!

### : పొత్తుపై అరవింద్ కేజ్రీవాల్ ఆసక్తికర వ్యాఖ్య



**ప్రజావినికిడి,ఢిల్లీ మే 29:**
కాంగ్రెస్ పార్టీతో పొత్తుపై ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ పొత్తు శాశ్వతం కాదని... లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు మాత్రమే తాము ఒక్కటయ్యామన్నారు. బుధవారం 'ఇండియా టుడే' రాజ్ దీప్ సర్దేశాయ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... జూన్ 4న లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.
'ఆమ్ ఆద్మీ పార్టీకి కాంగ్రెస్‌తో పర్మినెంట్ పెళ్లేమీ జరగలేదు. ప్రస్తుతానికి బీజేపీని ఓడించడమే మా లక్ష్యం. ప్రస్తుతం నియంతృత్వం, గూండాగిరిని అంతం చేయడమే మా పాలన లక్ష్యం' అన్నారు. ఢిల్లీలో 7 లోక్ సభ స్థానాల్లోనే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నట్లు తెలిపారు. పంజాబ్‌లో మాత్రం కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రత్యర్థులుగా బరిలోకి దిగాయని గుర్తు చేశారు. పంజాబ్‌లో బీజేపీకి ఎలాగూ మనుగడ లేదన్నారు.మద్యం పాలసీ కేసులోని మనీ లాండరింగ్ వ్యవహారంలో తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తి లేదని కేజ్రీవాల్ పునరుద్ఘాటించారు. అయితే తాను సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ మాత్రమే కోరుకుంటోందన్నారు. బీజేపీ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తే మాత్రం దేశంలో ప్రముఖ రాజకీయ నేతలంతా జైళ్లలోకి వెళ్లడం ఖాయమన్నారు. ఇంకా చెప్పాలంటే పుతిన్ సారథ్యంలో రష్యాలో పరిస్థితి ఎలా ఉందో.. దాదాపు అదే పరిస్థితి భారత్‌లో వస్తుందన్నారు.తమ పార్టీకి చెందిన నేతలు సత్యంద్ర జైన్, మనీష్ సిసోడియాలు బీజేపీలో చేరితే వెంటనే బెయిల్ వస్తుందని... బీజేపీ నేతల నుంచి సందేశాలు వెళ్లినట్లు తన వద్ద సమాచారం ఉందన్నారు. స్వాతి మాలివాల్ ఘటనపై స్పందించేందుకు కేజ్రీవాల్ నిరాకరించారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ రాజకీయ జీవితం ముగిసిపోతుందని జోస్యం చెప్పారు. అమిత్ షా ప్రధాని కావడం ఖాయమన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ‘విశ్వంభర’ సెట్‌లో అజిత్ కుమార్..

%మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం ‘విశ్వంభర’ సెట్‌లో తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ సందడి చేశారు. ఈ సందర్భంగా చిరు ఇన్‌స్టా వేదికగా స్పెషల్ పోస్ట్ చేశారు. ఇక అజిత్ నటించిన మొదటి సినిమా ‘ప్రేమ పుస్తకం’ మ్యూజిక్ ఆల్బం చిరంజీవి చేతులు మీదుగానే లాంచ్ అయ్యింది. ఆ తరువాత చిరంజీవి, అజిత్ మళ్లీ కలుసుకోలేదు. 30 ఏళ్ల తరువాత మళ్ళీ ఇప్పుడు కలుసుకున్నారు. అలాగే అజిత్‌తో మాత్రమే కాదు.. ఆయన భార్య షాలినితో కూడా చిరంజీవికి ఒక బంధం ఉంది. చిరంజీవి నటించిన సూపర్ హిట్ మూవీ ‘జగదేక వీరుడు అతిలోక సుందరి’ సినిమాలో షాలిని, ఆమె సోదరి షామిలి చైల్డ్ ఆర్టిస్టులుగా నటించారు. ఇలా చిరుతో అజిత్ కుటుంబంకి ఒక ప్రత్యేక సంబంధం ఉంది. ప్రస్తుతం అజిత్ తెలుగు నిర్మాతలు మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో ‘గుడ్ బ్యాడ్ అగ్లీ’ మూవీ చేస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ హైదరాబాద్‌లోనే జరుగుతోంది. ఇక ఈ మూవీ షూటింగ్ జరుగుతున్న పక్కనే చిరంజీవి ‘విశ్వంభర’ షూటింగ్ కూడా జరుగుతోంది. దీంతో అజిత్ కుమార్.. విశ్వంభర సెట్‌కి వచ్చి చిరును కలిశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిరంజీవి ప్రత్యేక పోస్ట్ చేశారు. ప్రేమ పుస్తకం ఆడియో లాంచ్ సందర్భం, జగదేక వీరుడు అతిలోక సుందరి సినిమాలో నటించిన షాలిని గురించి



మాట్లాడుకున్నట్లు చిరు తన పోస్టులో పేర్కొన్నారు. అలాగే అజిత్‌తో దిగిన ఫొటోలను కూడా మెగాస్టార్ షేర్ చేశారు. ప్రస్తుతం ఈ పిక్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# పుష్ప 2: రెండో సాంగ్ ఆగయా..

## అగ్గిరవ్వ లాంటి కెమిస్ట్రీ

“పుష్ప 2” సినిమా కోసం పాన్ ఇండియా ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. అల్లు అర్జున్ హీరోగా, సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, “పుష్ప: ది రైజ్” ఘనవిజయం తరువాత మరింత అంచనాలను పెంచింది. రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ వేగంగా సాగుతోంది. “పుష్ప 2” టీమ్ ఇటీవల విడుదల చేసిన టైటిల్ సాంగ్ కు మంచి స్పందన లభించింది. ఇక ఇప్పుడు మరో పాటను విడుదల చేశారు. “సూసేకి అగ్గిరవ్వ మాదిరి ఉంటాడే నా సామీ” అనే ఈ సాంగ్ ప్రోమో తోనే మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ సాంగ్ లో అల్లు అర్జున్ మరియు రష్మిక మందన్నా తమ స్టెప్పులతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. రెగ్యులర్ గా కాకుండా కపుల్ సాంగ్ అంటూ బిహైండ్ ది సీన్స్ తరహాలో లిరికల్ సాంగ్ విడుదల చేశారు. ప్రాక్టీస్ చేస్తూనే అల్లు అర్జున్ రొమాంటిక్ కెమిస్ట్రీతో ఆదరగొట్టేశారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ పాట, పుష్పరాజ్ శ్రీవల్లి మధ్య ఉన్న కెమిస్ట్రీని మరింత హైలైట్ చేసింది. ఈ కొత్త




కపుల్ సాంగ్ శ్రేయ ఘోషల్ గాత్రంలో సొంపుగా ఉంటుంది. ఈ పాటలో అల్లు అర్జున్ తన ఐకానిక్ స్టెప్పులతో మరోసారి ప్రేక్షకులను మెప్పించాడు. ఈ మెలోడీ పాట రొమాంటిక్ గా ఉండేలా డిజైన్ చేస్తున్నట్లు అనిపిస్తోంది. లిరికల్ వీడియోలో గణేష్ ఆచార్య మాస్టర్ కంపోజ్ చేస్తున్న విధానం సరదాగా సాగినట్లు అనిపిస్తుంది. ఇక సుకుమార్ తో కూడా మధ్యమధ్యలో స్టెప్పులు వేయించారు.✓ ఇటీవల విడుదలైన స్టిల్, జోడి లేటెస్టు ట్రెండ్ కు తగ్గట్లుగా ఉండడంతో సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది. “పుష్ప 2” లో మొత్తం 5 పాటలు ఉంటాయని తెలుస్తోంది. సుకుమార్ మరియు దేవిశ్రీ ప్రసాద్ కాంబినేషన్ ప్రతి సారి కూడా సక్సెస్ అయ్యింది. అల్లు అర్జున్ తో కలిసి వచ్చిన ప్రతి సినిమాకు బెస్ట్ మ్యూజిక్ అందించారు, ఈ సారి కూడా అంతే స్థాయిలో ఉంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఈ చిత్రంలో ఒక ఐటెమ్ సాంగ్ కూడా ఉండనుంది. ఈ సాంగ్ కోసం పలు ప్రముఖ కథానాయికల పేర్లు పరిశీలిస్తున్నారు. జాన్వీ కపూర్ పేరు ఎక్కువగా వినిపిస్తోంది, కానీ తుది నిర్ణయం ఇంకా రాలేదు. మైత్రి మూవీ మేకర్స్ ఈ భారీ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఏమాత్రం రాజీ పడడం లేదు. “పుష్ప: ది రైజ్” విజయం తరువాత, “పుష్ప 2” పై అంచనాలు మరింతగా పెరిగాయి. ఈ సినిమా ఆగస్టు 15న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మరి ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రికార్డులను సాధిస్తుందో చూడాలి.


# టిల్లు క్యూబ్ లో నేహా శెట్టి...



ఈ రోల్ ను టాలీవుడ్ సినీ ప్రియులు ఎప్పటికీ మర్చిపోలేరు. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ డీజే టిల్లు మూవీలోని ఆ రోల్ కు అంతా ఫిదా అయిపోయారు. హీరోయిన్ నేహా శెట్టి.. ఆ పాత్రలో తన అందం, అభినయంతో తనదైన శైలిలో మెప్పించింది. మూవీ రిలీజ్ అయ్యి రెండేళ్లు అయినా రాధిక పాత్రకు ఏ మాత్రం కూడా క్రేజ్ తగ్గలేదు. ఇక రీసెంట్ గా విడుదలై బ్లాక్ బస్టర్ అయిన డీజే టిల్లు సీక్వెల్ టిల్లు స్క్వేర్ లో కూడా నేహా శెట్టి సందడి చేసింది. కొన్ని నిమిషాలే రాధిక సిల్వర్ స్క్రీన్ పై కనపడినా.. థియేటర్లలో ఆడియన్స్ విజిల్స్ తో హోరెత్తించారు. అయితే టిల్లు ఫ్రాంచైజ్ లో ఫస్ట్ రెండు పార్టులు హిట్ కావడంతో మేకర్స్.. మూడో భాగం టిల్లు క్యూబ్ ను కూడా ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ మూవీ స్క్రిప్ట్ వర్క్ శరవేగంగా జరుగుతోంది. ఓ ఇంటర్వ్యూ లో మూవీ కాన్సెప్ట్ కూడా మారుతున్నట్లు సిద్ధు జొన్నలగడ్డ తెలిపారు. అయితే తొలి రెండు పార్టుల్లో అలరించిన నేహా శెట్టి.. థర్డ్ పార్ట్ లో ఉంటుందా లేదా అన్న విషయంపై ఆమె లేటెస్ట్ గా స్పందించింది. ఇంట్రెస్టింగ్ కామెంట్స్ తో టిల్లు క్యూబ్ పై అంచనాలు పెంచేసింది. బెదురులంక మూవీ తో తాను చేసిన చిత్ర పాత్ర కూడా అలాగే ఉంటుందని తెలిపింది. దీంతో పాటు తన అప్ కమింగ్ మూవీ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి కోసం కూడా మాట్లాడింది. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రంలో తాను బుజ్జి అనే స్ట్రాంగ్ రోల్ చేసినట్లు చెప్పింది నేహా శెట్టి. ఎప్పుడు ఎక్కడ ఎలా ఉండాలో బాగా తెలిసిన అమ్మాయి పాత్రలో కనిపించనున్నానని తెలిపింది. తన రోల్ అందరికీ నచ్చుతుందని వెల్లడించింది. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా నటించిన ఈ మూవీ.. మరో రెండు రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. మరి ఈ సినిమాతో నేహా శెట్టి ఎలాంటి హిట్ అందుకుంటుందో వేచి చూడాలి.

# వైష్ణవీ చైతన్య ‘చెన్నై లవ్ స్టోరీ’

టాలీవుడ్ లో ఇప్పుడు వైష్ణవి చైతన్యకి గల క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పని లేదు. ‘బేబి’ సినిమాతో ఆమె స్టార్ డమ్ ను అందుకుంది. ఆమె తాజా చిత్రంగా వచ్చిన ‘లవ్ మీ’ కూడా ప్రస్తుతం మంచి వసూళ్లతో దూసుకుపోతోంది. ఆ తరువాత ఆమె చేయనున్న సినిమా ఏమిటనేది అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తున్న విషయం. వైష్ణవీ చైతన్య తన తదుపరి సినిమాను ఆనంద్ దేవరకొండతో చేయనుంది. ‘బేబి’ సినిమాలో ఈ జోడీకి మంచి మార్కులు పడ్డాయి. అందువలన మళ్లీ ఈ జంటను తెరపై చూడటానికి అభిమానులు ఉత్సాహాన్ని చూపుతున్నారు. అందువల్లనే ఈ ఇద్దరితో మరో ప్రాజెక్టును ‘బేబి’ టీమ్ ప్లాన్ చేసింది. ‘చెన్నై లవ్ స్టోరీ’ అనే పేరుతో ఈ సినిమా రూపొందనుంది. ఎస్ కె ఎన్ నిర్మిస్తున్న ఈ సినిమాకి రవి దర్శకత్వం వహించనున్నాడు. ‘బేబి’ సినిమాకి దర్శకత్వం వహించిన సాయిరాజేశ్ ఈ సినిమాకి కథ – స్క్రీన్ ప్లే – మాటలు అందిస్తున్నాడు. ఆనంద్ దేవరకొండ తాజా చిత్రంగా ‘గం గం గణేశా’ ఈ నెల 31వ తేదీన థియేటర్లకు రానుంది. ఆ తరువాత ఆయన ‘డ్యూయెట్’ సినిమాను పూర్తి చేయవలసి ఉంది. ఆ వెంటనే ‘చెన్నై లవ్ స్టోరీ’ సెట్స్ పైకి వెళ్లనుంది.





# సిద్ధార్థ్, రకుల్ ప్రేమలో

## మాయ చేసే ‘చెంగల్వ’ సాంగ్

కమల్ హాసన్, శంకర్ కలయికలో రూపొందుతున్న ‘భారతీయుడు 2’ సినిమా విడుదలకు టైమ్ దగ్గరపడుతోంది. ఈ సినిమా రెండో సింగిల్ ‘చెంగల్వ’ ఇటీవల విడుదలైంది. అనిరుధ్ రవిచందర్ మ్యూజికల్ మ్యాజిక్ తో ఈ పాట ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేస్తోంది. మే 29 విడుదలైన ఈ పాట, అనిరుధ్ మ్యూజిక్ లోని ప్రత్యేకతను మరోసారి చూపిస్తుంది. సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్ జంటగా కనిపించిన ఈ సాంగ్, ప్రేక్షకులను రొమాంటిక్ యాత్రకు తీసుకెళ్తుంది. తెలుగు వెర్షన్ లో రామ జోగయ్య శాస్త్రి రాసిన లిరిక్స్ కు తగ్గట్టుగా, అబ్బీ వి మరియు శృతికా సముద్రాలా పాడిన విధానం పాటకు మరింత ప్రాణం పోశాయి. కమల్ హాసన్, శంకర్ కలయికలో రూపొందుతున్న ఈ సినిమా పై అభిమానులలో భారీ అంచనాలు నెలకొన్నాయి. కథానాయకుడు 2లో కమల్ హాసన్, కాజల్ అగర్వాల్, సిద్ధార్థ్, బాబీ సింహా, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియ భవానీ శంకర్, సముద్రకని వంటి ప్రముఖులు ప్రధాన పాత్రలో కనిపించబోతున్నారు. ఈ చిత్రం సోషల్ డ్రామాగా ఉంటూ, అవినీతి వ్యతిరేకతను ప్రధానాంశంగా తీసుకుని వస్తోంది. ఈ క్రమంలో సినిమాకు సంబంధించిన గ్రాండ్ ఆడియో లాంచ్ ఈవెంట్ చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో జూన్ 1న జరగనుంది. సోని మ్యూజిక్ ఆడియో హక్కులు సొంతం చేసుకుంది. ‘భారతీయుడు 2’ లో కమల్ హాసన్ మళ్ళీ వీరభద్ర సేనాపతి పాత్రలో కనిపించనున్నారు. ఈ సిక్వెల్ లో ఎస్.జె. సూర్య, నేదుముడి వేణు, కలిదాస్ జయరామ్, గుల్షన్ గ్రోవర్, బ్రహ్మానందం, జాకిర్ హుస్సేన్, పియుష్ మిశ్రా, గురు సోమసుందరం, ఢిల్లీ గణేష్, శివాజీ గురువాయూర్, దీపా శంకర్, అనంత్ మహాదేవన్, జార్జ్ మరియన్ వంటి నటులు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వివేక్, జి మరిముత్తు, మనోబాల లాంటి ప్రముఖుల దురదృష్టకర మరణాల నేపథ్యంలో, వారి పాత్రలు సరికొత్త టెక్నాలజీ అలాగే ఉంచడం జరిగింది. ఈ చిత్రం జూన్ 12 విడుదలకు సిద్ధమవుతోంది. ‘భారతీయుడు 2’ సినిమాతో రొమాంటిక్ మెలోడీ ‘చెంగల్వ’ సాంగ్ లో సిద్ధార్థ్, రకుల్ ప్రీత్ సింగ్ జంట ప్రేక్షకులని ఆకట్టుకుంటుంది. ఈ పాటతో అనిరుధ్ మరోసారి తన మ్యూజిక్ తో ప్రేక్షకుల హృదయాలను కదిలించాడు.

# రండి.. మా ‘బుజ్జి’ని నడపండి..

## ఎలాన్ మస్క్‌కు డైరెక్టర్ నాగ్ అశ్విన్ ఆహ్వానం



ప్రభాస్ నటించిన తాజా సైన్స్ ఫిక్షన్ చిత్రం ‘కల్కి 2898 ఏడీ’ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండటంతో చిత్ర బృందం ప్రమోషన్ల జోరు పెంచింది. ఇప్పటికే ఈ సినిమాలోని భారీ అంతరిక్ష రోబో వాహనం ‘బుజ్జి’ని ఆడియన్స్ కు పరిచయం చేసిన దర్శకుడు.. తాజాగా దీనికి అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం కల్పించేందుకు సిద్ధమయ్యాడు. ఇందులో భాగంగా ప్రపంచ కుబేరుడు, విద్యుత్ కార్ల తయారీ సంస్థ అయిన టెస్లా యజమాని, సీఈఓ ఎలాన్ మస్క్ ను ‘బుజ్జి’ని చూసేందుకు రావాలని కోరాడు. దాన్ని స్వయంగా నడిపి చూడాలని ఆహ్వానించాడు. ఈ మేరకు మస్క్ కే చెందిన సోషల్ మీడియా సంస్థ ‘ఎక్స్’ వేదికగా తాజాగా ఓ పోస్ట్ పెట్టాడు.‘డియర్ ఎలాన్ మస్క్ సార్.. మా ‘బుజ్జి’ని చూసి స్వయంగా నడపాలని మిమ్మల్ని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం. ‘బుజ్జి’ ఒక ఆరు టన్నుల రాకాసి. పూర్తిగా మేడిన్ ఇండియా స్ఫూర్తితో పూర్తిస్థాయి విద్యుత్ వాహనంగా ఇది తయారైంది. ఈ వాహనం ఒక ఇంజనీరింగ్ అద్భుతం. మీ (టెస్లా) సైబర్ ట్రక్ తో మా ‘బుజ్జి’ ఓ గొప్ప ఫొటో సెషన్ కాగలదని గట్టిగా నమ్ముతున్నా. ఆ రెండు వాహనాలు కలిసి పరుగులు తీసే దృశ్యం కనువిందు చేస్తుంది’ అంటూ నాగ్ అశ్విన్ తన పోస్ట్ లో రాసుకొచ్చాడు. తన పోస్ట్ కు ఈ సినిమాలో హీరో ప్రభాస్ యాక్షన్ లుక్ ఫొటోను జత చేశాడు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613